## నెల్లూరు ఎలక్ట్రిసిటీ

# కరెంటు వుత్పత్తి ప్రభుత్వానిదైనా మధ్యదళారీల నిలువుదోపిడి

నెల్లూరు పవర్ అండ్ లైట్ కంపెనీతో విసిగి వేసారిన నెల్లూరు పౌరులకు ప్రభుత్వ థర్మల్ స్టేషన్ రావడం ఒక వరప్రసాద మనుకొన్నారు. కాని, కరెంటు వుత్పత్తి ప్రభుత్వానిదైనా, పంపకం యిదివరకటి కంపెనీకే యివ్వడంమూలంగా లోకా లైటింగు, రేటు, యీ అన్ని యిబ్బందులూ అట్లనే వుండిపోయాయి. దీనివల్ల ప్రజలడబ్బుతో నిర్మించిన థర్మల్ స్టేషన్ లాభాలను ప్రజలు పొందడానికిబదులు, మధ్యదళారీ పొందుతున్నారు. ఈ విషయంలోవున్న అన్ని సమస్యలను నెల్లూరు అడ్వకేటు శ్రీ టి. ఆర్. పరమశివంగారు ప్రశ్నోత్తరాల రూపంగా యీ దిగువ వ్రాస్తున్నారు.

—సం. జ. రై.

ప్రశ్న: మనకు థర్మల్ స్టేషనువచ్చి అయిదు వారాలకు పైగా అయినది. మనయూరి దీపాలు యిప్పుడెట్లు వెలుగుచున్నవి?

జవాబు: వకవకలాడుచూ వెనుకటి దినములే మేలనిపించుచున్నవి.

ప్ర: ఎందువల్ల అట్లు వెలుగుచున్నవి?

జ: థర్మల్ స్టేషనులో విద్యుచ్ఛక్తి లోపమా లేక విద్యుచ్ఛక్తి బట్వాడా (Distribution) లో లోపమా అని సమస్య. క్రొత్త స్టేషనులు పెట్టుని లోపమని చెప్పవచ్చునా? ఇప్పుడున్న సబ్ స్టేషనుద్వారా బట్వాడా కాబడే వరుసలలోని లైనులలో వెనుకటివున్న విద్యుచ్ఛక్తి దుర్బలము గానున్నది. క్రొత్తలోనే, లోడ్ తక్కువగానున్నప్పుడే థర్మల్ స్టేషనులో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి యింత తక్కువగానుండునా? అని సందేహించవలసియున్నది.

### కోటా పద్ధతి

ప్ర: థర్మల్ స్టేషను వచ్చిన వెనుక కోటా తీసివేయబడునని వినికిడిగాయున్నది. ఇది ఎంతవరకు నిజము.

జ: యుద్ధకాలమున విద్యుచ్ఛక్తి యధాశక్తిగా ఉత్పత్తి చేయుటకు వీలులేనందున ఉత్పత్తి అయిన విద్యుచ్ఛక్తిని మితిమించి యుపయోగించుట మాన్పించుటకై విధింపబడిన పెనాల్టీ యిదివరకే తీసివేయవలసియుండినా, మన అశ్రద్ధవలననూ, నెల్లూరు పవర్ అండ్ లైటువారి అశక్తతవలనను (అనగా యంత్రములు తెచ్చుకొనని కారణమువలన) యినాళ్ళ పెనాల్టీ విధింపబడుచున్నది. కాని, ఇప్పుడు వినుటలో యిది ఒక వరుమానముక్రింద గణింపబడుచున్నది. ఇంకను విధింపబడుట అక్రమము. ఈ పన్ను గవర్నమెంటుకు చెందుచున్నట్లు చెప్పుచున్నారు. అటులైన గవర్నమెంటు వారు వెనుకటి పెనాల్టీలుకూడా రద్దుచేసి పెనాల్టీ తొలగించి వసూలయిన పెనాల్టీలంకట్టిన వారికి వాపసు యిప్పించుట కనీస ధర్మము. ఏలయన:-(1) కోటాకుమించి యుపయోగించినందున ఏలాటి ప్రమాదములు జరుగవు. (2) మరి యుత్పత్తి తక్కువయిన యుద్ధకాలములోకూడా పవర్ అండ్ లైటువారును మునిసిపాలిటీవారును తగాదాలుపెట్టుకొని వీధులలోని దీపములు వెలిగించుటయేలేదు. కనుక కరెంటు మిగులుచున్నది.

### సర్ ఛార్జి

ప్ర: అయితే సర్ ఛార్జీ విషయమై మీ అభిప్రాయమేమి?

జ: ఇది ప్రస్తుతపు పరిస్థితులలో అక్రమమైన దోపిడీక్రింద పరిగణింపవలసియున్నది. దీనికి చెప్పబడు కారణములు సరికావు. ఇది యుద్ధకాలములో ఆయిల్ వగైరాలు కంపెనీకి విరివిగాగాని, సక్రమముగాగాని, మామూలు ధరలకు గాని దొరకనందున మిక్కిలి వ్యయప్రయాసలు కలిగి నష్టపడుచున్నారను కారణమున క్రిందటి నాటికి 60 ఎక్కువ వసూలు చేసికొనుటకు కంపెనీకి గవర్నమెంటు అధికారమిచ్చినది. థర్మల్ స్టేషను స్థాపించిన తర్వాతకూడా గవర్నమెంటు యీసర్ ఛార్జిని అమలులోనుంచుట సరికాదు. ఏలయన తే 2-10-50 ది నుండి కంపెనీవారే కరెంటు వుత్పత్తి చేయుట మానివేసిరి. ఆ తేదీనుండి కంపెనీవారికి థర్మల్ స్టేషనునుండి యుత్పత్తియైన కరెంటును నగరములో పంచిపెట్టుట (Distribution) యే గాని తయారు చేయు పనియేమియులేదు. కాన, తయారుచేయుటకుగాను యేర్పడు వ్యయ ప్రయాసలకుగా యేర్పడిన సర్ ఛార్జిని కరెంటుయుత్పత్తి చాలించిన తర్వాతకూడా వసూలుచేసికొనుటకు కంపెనీవారికి గవర్నమెంటుఅధికారమిచ్చుట అక్రమము, ప్రజలకు ద్రోహము. అధికారులకు తెలియక పోవుట శోచనీయము. ఈ విషయమై వినియోగదార్లమగు మనమున్నూ, మునిసిపాలిటీవారున్నూ యేకమై ఆందోళనచేసి మనమంత్రులకు తెలిపి యీ సర్ చార్జి రద్దు చేయించుట ముఖ్యకర్తవ్యము ఇది ఒకరుచేయు పని కాదు.

ఈ సర్ ఛార్జిని సమర్థించుకొనుటకు కంపెనీవారు తాము క్రొత్త సబ్ స్టేషన్లు, లైనులు వేయవలసియున్నదనియు, యీ సర్ ఛార్జి లేనియెడల తాము నష్టపడుదుమనియూ చెప్పుకొనుచున్నారు. ఇది సబబైన సంజాయిషీ కాదు. క్రొత్తలైనులు వేయుట వారి బాధ్యతయేకాక కరెంటు పంపిణీకు సబ్ స్టేషనులుకట్టుట మొదలగునవి కంపెనీ యుత్పత్తియగునపుడు పొందిన లైసెన్సు షరత్తులలోనేయున్నవి. అవి లైసెన్సుకు సంబంధించిన స్వాభావిక విధులు. ఇదివరకే కొన్ని సబ్ స్టేషన్లు కట్టవలసియుండగా, యింతకాలము కట్టలేదు. లైసెన్సు మేరకు విధిగా చేయవలసిన పనులు చేయనందున్నూ లైసెన్సు రద్దుచేయవలయునేగాని కంపెనీకి వినియోగదార్ల యొద్దనుండి వసూలుచేసుకొమ్మని అధికారమిచ్చుట శుద్ధ దోపిడి. సబ్ స్టేషనులుకట్టి క్రొత్త లైసెన్సులు వేయుట అను విషయములు లైసెన్సు కాలముతో ఆవాలోచితమైన విషయములు సందర్భములు కావు. క్రొత్త లైనులు వేయునపుడు క్రొత్త కనెక్షను కోరువారినుండి సగము ఛార్జి వసూలుచేసికొనుట లేదా? పాపము, ఉచితంగానే చేయుచున్నారా?

మరియూ, కంపెనీకి థర్మల్ స్టేషనువారు యూనిట్ 1-కి రు 0-0-8 ల వంతున కరెంటు సప్లయిచేయుచున్నారు. ఇందుమీదట ఫ్యూయల్ చార్జీఅని యూనిట్ 1-కి గవర్నమెంటువారు రు. 0-1-6 లు వసూలు చేయుచున్నట్లు కంపెనీవారు అనుచున్నారు. ఇది నిజమైననూ క్రిందటి రేటు 0-6-0 లలో యూనిట్ 1-కి కంపెనీవారికి 0-4-0 లు లేక 0-5-4 లు మిగులుచున్నది. కేవలము డిస్ట్రిబ్యూషనుకు యీమాత్రము మునకన్న యింకా యెక్కువ కావలెనా? ఇట్టి పరిస్థితులలోనే గుంటూరులో యీ చార్జీలు కంపెనీవారికే యూనిట్ 1-కి 0-5-6 చొప్పున చార్జీచేయవలసినదని యుద్ధకాలములో కూడా రేటు నిర్ణయించియున్నారు. ఈ కారణములన్నిటినిబట్టియూ మనకు యీ సర్ చార్జి తొలగింప

—కొరత 8-వ పేజీలో

ఆంధ్రదేశమంతటా 15 కేంద్రాలలో ఒకేసారి త్వరలోవిడుదల

★

జాతి మత భేదముల పోగొట్టి సర్వమానవ సమానత్వానికి పాటుబడిన
త్యాగజీవి మహోజ్వల చరిత్ర

★

యూనిటీవారి

సాయిబాబా

మన్నవ - అద్దంకి - సి యస్. ఆర్ - బాలసరస్వతి
హేమలత _ సీతారాం _ రామమూర్తి మొదలగువారు నటించారు.

దర్శకుడు:
పట్టాభి.



రిలీజు: జయంతీపిక్చర్సు, గూడూరు

# నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

## బుచ్చి—నాయకులు

ఇంగ్లండ్‌లో ప్రభుత్వాలను పాలించే నాయకు లంతా ఏ కొద్దిమంది పెద్ద కుటుంబాలవారు గానో వున్నారనేది విజ్ఞులకు తెలియనిది కాదు. అట్లనే మనజిల్లాలోకూడా బుచ్చిలోని ఒకటి రెండు కుటుంబాలవారు నాయకత్వం వహిస్తు న్నారు.

జస్టిస్‌పక్ష ప్రాబల్యంలో దొడ్ల కుటుంబీ కుడు బెజవాడ రామచంద్రారెడ్డిగారు శాసన సభాధ్యక్ష పీఠం అధిరోహించారు. వ్యతిరేక బెజ వాడ కుటుంబీకుడు గోపాలరెడ్డిగారు కాంగ్రెసు పక్ష ప్రాబల్యంలో రెండు పర్యాయములు మంత్రిత్వ పీఠం అధిరోహించాడు. ఇంతవరకూ బాగానేవుంది ఇకమీదట రాజకీయ వాతావర ణమే మారిపోతున్నది. కమ్యూనిస్టు సోషలిస్టు భావాలు ప్రజలలో ప్రాకిపోతున్నవి. ఇందుకు అనుగుణ్యమైన నాయకత్వం తయారుకావలసి వున్నది మొదట దొడ్ల కుటుంబం జస్టిసుపార్టీలో విలీనమైతే, దానికి పోటీగా అన్నట్లు బెజవాడ కుటుంబం కాంగ్రెసులో లీనమైంది మళ్ళీ దీనికి పోటీగా దొడ్ల కుటుంబంలోనుండి రామ చంద్రారెడ్డిగారి పుత్రుడు పాపిరెడ్డిగారు సోష లిస్టు నాయకుడుగా తయారైనాడు. బీజదశ, మొలకదశ, దాటి వృక్షదశకు వస్తున్నది. తిరుగా దీనికిపోటీగా బెజవాడ మేనకూరు కుటుంబాల నుండి పోటీనాయకత్వం రావలసియున్నది. దీనికి పోటీ రావాలంటే ఇక కమ్యూనిస్టు నాయకత్వమే కదా!

కానీ ఈ కుటుంబ యువకులలో ఏ నాయక త్వమూ కనిపించడంలేదు. బెజవాడ, మేనకూరు కుటుంబాలలో ఇంతమంది యువకులున్నారు కదా, కాంగ్రెసు పక్షాన్నయినా అభ్యుదయ మార్గంలో నడిపేవారు ఒక్కరుకూడా కనిపిం చడంలేదని చరిత్ర ఆక్షేపిస్తున్నది. దీనికి ఆ యువకులేమి సమాధానమిస్తారో?

ఇతరులను ఆక్షేపించేముందు ఆత్మపరీక్ష అవసరంగదా?

కాలం పరుగెత్తుతున్నది. యువకుల్లారా మీ కర్తవ్యమేమిటో ఆలోచించుకోండి. కాలంలో విలీనమవుతారా, ముందుకుపోతారు; పరుగెత్త లేకుంటిరా వెనుకపడతారుసుమా!

## అధికారవర్గం

హైదరాబాదులో దక్కుముక్కలైన విచార ణలోపడి వెలుపలకు త్రోసిన విశ్వేశ్వరరావును కోవూరుతాలూకా తాసిల్దారంతటి బాధ్యతా పద వికి నియమించడం, మేము ఋకరాం ఒప్పుకోము. తోగప్పగారుమాత్రం ఇది కాదంటారా?

• • •

టి. సి. ఓ. శ్రీ వీరరాఘవులునాయుడు గారికి బదులు, దర్శి డిప్టీతాసిల్దారుగా వుండినటి. గోవింద రాజులునాయుడు గారిని నియమిస్తారని వింటు న్నాము. వీరరాఘవులునాయుడుగారు కెలవుమీద పోవడము మంచిపనే!

గోవిందరాజులనాయుడు గారినిగూర్చి యింత వరకు మంచిమాటే వింటున్నాము. ఇక్ల ఈ పేరు చివరదాకా కొనసాగుగాక!

• • •

"పశ్చిమరాజ్యం"ను హైకోర్టుకు, అక్కడ నుంచి సుప్రీంకోర్టుకు యెక్కించిన సూర్యనారా యణమూర్తిగారిని ఉదయగిరి తహశీల్ దారుగా వేశారట. యాసీంఆలీసాహెబుగారి దినాలలో జరిగిన అక్రమాలను బైటపెట్టగలిగినప్పుడే వారిని మేము అభినందిస్తాము.

ఉదయగిరి తాశీల్దారుగాకూడా పేరు ప్రఖ్యా తులు సంపాదించిన యాసీంఆలీసాహెబుగారిని డి. యస్. ఓ. ఆఫీసు అకౌంటెంటుగావేశారట.

'ఆకార సదృశ ప్రజ్ఞా' అన్నాడు కాళిదాసు. అట్టిప్రజ్ఞనే చూపుమని సాహెబుగారిని మేము కోరవచ్చునా?

• • •

శేబర్ఆఫీసరు యాసీంఆలీసాహెబు గారిని గూర్చిన విచారణ యింకా నిలవలోవున్నది. ఆ విచారణను స్వయంగా తోగప్పగారు జరపడము అవసరమా, అనే మీమాంస యింకా మాబుద్ధి తేల్చలేదు.

## దొంగిరిబుడ్లు

9 తేది ఉదయం నెల్లూరుటవున్ పోలీసు రిజర్వుడు వారి వీధిలోని గుమపాటి రాజమన్నారుశెట్టి, పెంద్యాల వెంకటశేషయ్య, గుమపాటి రాఘయ్య అంగళ్లు, ఇండ్లను సోదాచేయగా 5 బ్రాందిబుడ్లును, 1 విస్కీబుడ్డిన్నీ దొరకినవి. రాజమన్నారు, వెంకటశేషయ్యగార్లను అరెస్టు చేసి జామీనుమీద వదిలారు. యీ దాడి వెడలిన వారిలో అసిస్టాంటు (ప్రొహిబిషన్) సబిన్స్పెక్టరు బాలాయిమాంగారుకూడా వున్నారు.

## సవరణ

గత వారం నెల్లూరు ముచ్చట్లలో 'రీడింగు రూమా, జూదశాలా?' అనే శీర్షిక క్రింద ప్రక టింపబడిన విషయము ఆంధ్ర సభకు సంబంధించి నదికాదు. కాలేజికి ఎదురుగావుండు రీడింగురూముకు అన్వయించును. పొరబాటు జరిగినందుకు మా విచారాన్ని తెల్పుతున్నాము. —సం.జ.రై.

## చక్కెర రేషన్

1.12.50 తేది నుండి టవున్‌లోని 108 రూ. మించిన ఆదాయంబడిగలవారికి పెద్దలు, పిన్నలకు వారానికి తలా 5 పలాలు, 100 రూ.లకు తక్కువ ఆదాయంకలవారికి తలా 2 పలాలు యివ్వబడునని, బియ్యపు రేషన్ కార్డులను 25.11.50 లోపల తాలూకా, ఫిర్కా అధికార్లు ఎవరివద్దనైనా చేర్పాలు తీసుకొనకుంటే చక్కెర యివ్వబడదని తాసిల్దారు నారాయణస్వామిగారు తెలియజేస్తు న్నారు.

—తరువాయి 11 వ పేజీలో

## లోకాలోకనం

(6 వ పేజీ తరువాయి)


దాడులవల్ల జరిగినవష్టాలకు పరిహారమివ్వమన్నా మని అమెరికాప్రభుత్వం ప్రకటించింది. అయినా "తమ సరిహద్దుల రక్షణనిమిత్తమై కొరియాలోని దురాక్రమణదారులను ప్రతిఘటించు తలంపుతో చైనా సైన్యాలు కొరియా రంగంలో ప్రవేశిస్తు న్నాయి" అంటూ మావో ప్రభుత్వం ప్రకటిం చింది. ఇందలి కుటిల రాజనీతి మరల్ప కత్తి మేంగదా!

కొరియాలో నేకాదు - ఇండోచైనాలోకూడా చైనీయసైన్యాలు ప్రవేశించాయని, హోచిమిన్ యుద్ధకార్యక్రమంలో ఆకస్మాత్ విజృతి పొంద చూపడానికి ఇదేకారణమని కొన్నివార్తలు చెబు తున్నాయి. అసలు హోచిమిన్‌కు ఆయుధాల సరఫరాచేస్తున్నది మావో ప్రభుత్వమేననేది ఒక బహిరంగ రహస్యమే!

కొరియా, ఇండోచైనాలు మాత్రమేగాదు— మావో మాయవ్యూహం నేడు 'టిబెట్' మీదనే వల్లెవడక నడుస్తూవుంది—'అది మానవుడు' జన్మిం చిన ఆ టిబెట్‌లో నేడు 'మాయమానవుడు' పం జర్పు దొమ్మ కున్నాడు!

—తరువాయి 6 వ పేజీలో


# త్వరలో విడుదల!




పక్షిరాజా వారి

# బీదల పాట్లు

నాగయ్య.. లలిత.. పద్మిని... నటించినది....

డైరెక్టర్... రామనాథ్

చిత్రప్రియా రిలీజ్

## గుంటూరు సమావేశం
(మొదటి పేజీ కొరవ)

కాని సమ్మేళనం అనుకున్నట్టుగా చరిత్రాత్మకం కాలేదు; తీర్మానాలు ఏవిధంగానూ నిశ్చితమైన దృక్పథాన్ని, కార్యక్రమాన్ని ప్రతిపాదించలేదు. పోతే విశేషమేమిటంటే యీ విషయాలన్నీ యీవరకు ఊరూరికీ వెళ్లి చెప్పారు; ఈసారి ఊరు ఊరునుండి అంతిమంగా జరిపర్చి చెప్పారు.

ఈ నిర్ణయాలు మరిరామా తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధులకు ఏమాత్రం నచ్చలేదు; వారిలో చాలామంది యిప్పుడే కాంగ్రెసునుండి నిష్క్రమించాలని, ప్రకాశంగారి ధోరణివల్ల తప్ప, లేక అనుచరులమాత్రం నిజమైన కాంగ్రెసు అని, యీ 'అసత్య, అవినీతి కాంగ్రెసు' తమను బయటకు నెట్టివేసేగాని పోదల్చుకో కూడదని స్పష్టమవుతుంది. అందువేత వారిలో అసంతృప్తి కలిగింది.

సమావేశంలో రంగాగారి వర్గమునకు చెందినవారు ఉత్సాహవంతంగా కార్యక్రమంలో పాల్గొనక పోవడం స్పష్టంగా కనబడుతున్నది. ఓబులరెడ్డిగారు, లక్ష్మీనారాయణగార్లు హాజరు వేయించుకొని వెళ్లారు. మిగతవారు సమావేశంలో ఛన్నారుగాని ముగతా శ్రోతలకలెనే - దాని అర్థ మేమిటో తేలాలి.

కాని అనాడు గుంటూరు అంతటా ఎక్కడవిన్నా కటిపిస్తున్నట్లు "పంజాబుదున్నలు ఎందరె .. దడ దా దడ దా" అనే గీతం పాట మారుమ్రోగింది.

---

## రైతు పంచాంగం

### వర్షయోగము

1950 నవంబరు 10 తేదీ మొదలు డిసంబరు 9 తేదీ వరకు, కార్తీకమాసము. నవంబరు 15, 16 తేదీలలో శనికి అయిదవఇంట జలరాశిగతుండై చందునింపుటుంటుటచేతను నవంబరు 19, 20, 21. తేదీలలో జలచంద్ర సంయోగమువలనను, బుధ శుక్రులు ఏకరాశిగత సంయోగమువలనను, డిసంబరు 6 తేదీ కుజచలన సంయోగంబువలన, అధికమైన వర్షము వర్షించును.

### విశాఖకార్తె

నవంబరు 6 తేదీమొదలు 19 తేదీవరకు విశాఖ కార్తె, అర్ధజలరాశి, అభివృద్ధి.

నవంబరు 10 తేదీ మొదలు 19 తేదీ వరకు

### ఉదయాస్తమయములు

ఉదయం గం॥ 5 ని 1 అస్తమయం గం॥ 5.27 ని

### నవంబరు తిథులు

| | | | |
|---|---|---|---|
| 11 శని. విదియ | రాత్రి | 12-32 గం॥ వ, |
| 12 ఆది. తదియ | ,, | 10. 4 గం॥ వ, |
| 13 సోమ. చవితి | సా॥ | 7.54 గం॥ వ, |
| 14 మంగళ. పంచమి | ,, | 5.50 గం॥ వ, |
| 15 బుధ. షష్టి | పగలు | 4. 2 గం॥ వ, |
| 16 గురు. సప్తమి | ,, | 2.33 గం॥ వ, |
| 17 శుక్ర. అష్టమి | ,, | 1.29 గం॥ వ, |

### అనూరాధకార్తె

నవంబరు 19 తేదీమొదలు డిసంబరు 2 తేదీ వరకు అనూరాధకార్తె, పూర్ణజలరాశి.

— నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

---

### జమీన్ రైతు

| | |
|---|---|
| సంవత్సరం చందా | 10—0—0 |
| అర్థ సం॥ర చందా | 5—0—0 |


# దీపావళీ
## విడుదల
మద్రాసునగరము, ఆంధ్ర, రాయలసీమ,
నైజాం, మైసూరు సంస్థానములలో



ప్రతిభావారి
# ★ స్వప్నసుందరి ★

| | | | | | |
|---|---|---|---|---|---|
| నెల్లూరు | - | వినాయక్ | విజయవాడ | - | శ్రీలక్ష్మి |
| మద్రాసు | - | శ్రీకృష్ణ | ,, | - | శేషమహల్ |
| ,, | - | రాజకుమారి | రాజమండ్రి | - | జయ |
| బెంగుళూరు | - | మూవీలాండ్ | ,, | - | శ్యామల |
| ,, | - | రూప్‌మహల్ | ఏలూరు | - | కేసరి |
| మైసూరు | - | చాముండేశ్వరి | గుంటూరు | - | న్యూ సిటీ |
| ,, | - | గణేశ్ | తెనాలి | - | స్వరాజ్ |
| విశాఖపట్టణం | - | పూర్ణా | వరంగల్ | - | చౌదరి |
| ,, | - | సెలెక్టు | కర్నూలు | - | చాంద్ |
| కాకినాడ | - | మెజస్టిక్ | అనంతపురం | - | రఘువీర్ |
| ,, | - | పాలెస్ | మచిలీపట్నం | - | బృందావన |
| | | | భీమవరం | - | వెల్కం |

| 11—11—50 నుండి | | | 15—11—50 నుండి | | |
|---|---|---|---|---|---|
| విజయనగరం | - | పూర్ణా | సికింద్రాబాద్ | - | పారమౌంట్ |
| కడప | - | రౌనక్ | హైదరాబాద్ | - | సాగర్ |
| | | | చిత్తూరు | - | ప్రమీల |

ఆంధ్ర—రాయలసీమ—నైజాములకు :- పూర్ణాపిక్చర్సు - విజయవాడ.
తమిళ్‌నాడు—మైసూరులకు :- శర్లంపిక్చర్సుసర్క్యూట్ - బెంగుళూరు.

ప్రొడ్యూసరు — డైరెక్టరు : సి. బలరామయ్య


Editor, Printer - & Publisher N. Sreeramamurthy, Zamin Ryot Power Press, 170 Thipparajuvari St. Nellore.